## పేదింటి యువతి పెళ్ళికి ఐ వి ఎఫ్ చేయూత



**తాండూరు / మే 4 :**
పేదింటి యువతి పెళ్ళికి ఐ వి ఎఫ్ చేయూత అందించింది. ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా వారి సహకారంతో తాండూర్ పట్టణంలో మల్రెడ్డిపల్లి లో నివసిస్తున్న నిరుపేద మహిళ కర్నే మమత వివాహం కోసం బంగారు పుస్తె మెట్టలు,చీర, ఆర్థిక సహాయం అందించారు. ఐ వి ఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్, వికారాబాద్ జిల్లా ఐ వి ఎఫ్ మహిళా అధ్యక్షురాలు సాహు శ్రీలత కోరడంతో సోమవారం 53 వ జన్మదినం సందర్భంగా పుస్తె మెట్టలు చీర ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి సంతోష్ కుమార్, కార్యదర్శి కల్వ శేషు, కోశాధికారి ఆగిరు మహేష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు సాహూ శ్రీలత, కార్యదర్శి నెమలిగా స్వాతి, ఐ వి ఎఫ్ పట్టణ అధ్యక్షులు కల్వ జగదీష్, కార్యదర్శి గుడిపల్లి ప్రణయ్, కోశాధికారి కల్వ సాయి తేజ పాల్గొనడం జరిగింది, అనంతరం అందరూ కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఐవీఎఫ్ ద్వారా నిరుపేదలకు మహిళలకు ఉపాధి కోసం కుట్టుమిషన్లు కూడా ఇస్తామని తెలియజేయడం జరిగింది.

## వాసవి మాత పూజ గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ఆర్ సి పురం అమీన్పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి యొక్క గోశాల వద్ద రామకృష్ణ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రభాకర్ గుప్త మరియు రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గోపూజ గరుకు స్థంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోవులకు మేత సరఫరా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఈరోజు బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఆర్యవైశ్య సంఘం రామకృష్ణ నగర్ అధ్యక్షులు దూదిపర్తి నాగమల్లేశ్వరరావు వైశ్య సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో గోవు పూజ కార్యక్రమం గొప్పగా జరిపించడం జరిగింది. గో పూజ గరుకు స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికిలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఘనంగా గోమాత పూజ చేసి గురుక స్తంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోపూజ చేయడం జరిగింది. ప్రభాకర్ గారిని బెరీ రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య విషయం ప్రభాకర్ గుప్తా గోశాలకు డీసీఎం నిండుగా రూ.15000 పశుగ్రాసం పచ్చి గడ్డి గోవులకు మేతగా ఇవ్వడం జరిగింది. ఈ సం దర్భంగా ఆర్కె నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ప్రభాకర్ గుప్తా గారు బేరీ రామచంద్ర యాదవ్ కి ఆహ్వానం పలుకుతూ స్వాగతం చెప్పి పూజలో పాల్గొన్నందుకు రామ్ చందర్ గారికి బృందంలో పాల్గొన్న అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. గోమాత పూజ గరుక స్తంభం ప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని బేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మన పెద్దలు తాతల కాలంలో మనుషుల కంటే ఆవులే ఎక్కువగా ఉండేవి నాగలి దున్నటానికి ఎద్దులు పాడి పంటలతో పల్లెలు గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనాధారం చేసుకొని బ్రతికే వారు. ట్రాక్టర్లు మిషనరీస్ వచ్చిన తర్వాత గోవులకు దుక్కి దున్నే ఎద్దులకు నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది దేవాలయాల వద్ద గోశాలలు ఉండడం తప్ప పాడి పరిశ్రమగా జెర్సీ ఆవులు జెర్సీ గేదెలను పెంచడం జరుగుతుంది. కావున భేరి రామచంద్ర యాదవ్ గారు గోశాలలో అయినా గోవులను పెంచాలని మన హిందూ ధర్మం ప్రకారం గోపూజ చేయడం ఎంతో ఆనందకరమైన విషయం ఈరోజు ప్రభాకర్ గుప్తా కాలనీ అధ్యక్షులు తీసుకున్న నిర్ణయానికి అభినందించారు. గృహప్రవేశాలకు తప్ప గోవులు పెంచడం ఇష్టపడడం లేదు. ఇకముందు కూడా మంచి పనులు చేయాలని ఇలాంటి పూజలు హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ ప్రభాకర్ గుప్తా కి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గుప్త తో పాటు ముఖ్య అతిథి బేరి రామచంద్ర యాదవ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు పృథ్వీ గుప్తా దిష్టి కార్గిని సెక్రెటరీ మాసిట్టి ప్రభాకర్ గుప్తా ఆయా డిస్టిక్ మహిళా విభాగం సిల్వర్ రేఖ ఆంజనేయ సెక్రెటరీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు బాదం సాయి బాబా వెంకట గురు ప్రసాద్ కె వి కొత్త రాజు రఘురాం నూకల సుబ్రమణ్యం నాగేశ్వరరావు శివ కుర్తి రాజు అనేకమంది పాల్గొని పూజా కార్యక్రమం సఫలం చేయడం జరిగింది భక్తులందరికీ పాల్గొన్న వారికి గోరక్షక బ్యాడ్జీలతో సత్కారం చేయడం గొప్ప విశేషం అభిమానులు పెద్దలు కాలనీవాసులు అందరూ హాజరై గోమాత పూజా కార్యక్రమం గరుక స్తంభ ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం సంపూర్ణం చేయడం జరిగింది.



## శుభ కార్యాలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి





**తాండూరు / మే 4 :**
తాండూరు లో జరిగిన వివిధ శుభ కార్యాలో ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం తాండూరు డివిజన్ పరిధిలోని బషీరాబాద్, తాండూరు మండలం, తాండూరు పట్టణం లో జరిగిన వివాహాలకు, గృహప్రవేశాలకు, పుట్టు పంచాల వేడుకలకు హాజరైన మహేందర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడ్డల రవీందర్, బిర్కెట్ రఘు భగవాన్, లేబర్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పునీత్,అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశము హాలులో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రేపటి నుండి జరిగే రెవిన్యూ సదస్సులు కార్యక్రమాలు ఉండడంతో ఈ నెల 5వ తేదీ నా జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరెట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు



కూడా రాకూడదని కలెక్టర్ కోరారు.



**శేరిలింగంపల్లి, నీలగిరి వార్త**
భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కె అరుణకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలులి తెలిపిన జితేందర్.

## మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల

## రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం



**ధాన్యం కొనుగోళ్లు, తూకం తదితర అంశాలపై అన్నదాతలు దాతలు ఆలోచన చేయాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వార నీటినిహాప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు.
అనంతరం సభలో విప్ మాట్లాడారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ కుడికాలు ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు ప్యాకేజీ లైన్ లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట కనగర్తి నాగారం పల్లిమక్త సుద్దాల రామన్నపేట మంగళపల్లి గ్రామాలకు అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని విప్ వివరించారు రైతులకు సాగునీరు అందించిన లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతాంగానికి నీటిని విడుదల చేయడం జరిగిందని వివరించారు ఆరోజు మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కపల్లి బుగ్గ రాజేశ్వర తండా అల్మాస్పూర్ రాజన్నపేట దేవుని గుడి తండా గొల్లపల్లి బాకృం పల్లి తిమ్మాపూర్ వరకు నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. సుమారు 5000 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయడం జరిగిందని విప్ గుర్తు చేశారు ఎక్కడ ఇబ్బంది ఉన్నా దాన్ని తీర్చే బాధ్యత తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.
భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసి కాలువ పనులు ప్రారంభం చెసి నీటిని విడుదల చేశామని తెలిపారు.ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకు 70 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని మరో 70 ఎకరాలు భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని విప్ వెల్లడించారు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక పేద తేడా లేకుండా మేనిఫెస్టో లో చెప్పకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు 90 లక్షలతో సీసీ రోడు నిర్మాణం చేపట్టడం జరిగిందని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లుమంజూరుచేసామనివిప్ తెలిపారు.

**ధాన్యం కొనుగోలు పై ఆందోళన చేసిన వారు తెలుసుకోవాలి...**
ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగిహా మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని, 2022-23లో 9 వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతహా2023-24 లోహా67 వేల 520 మెట్రిప్ టన్నులు ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు.తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకి రైతులను నిలువునా ముంచారని విమర్శించారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకున్నా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని ఇంటర్మీడియట్ గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు...

**ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం**
మహిళ తల్లులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 600 కొట్లు బ్యాంకు లింకేజి చేయడం జరిగిందన్నారు కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇప్పటికే 30 లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య రొండి రాజు చెలుకల తిరుపతి వైస్ చైర్మన్ ప్రభాకర్ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ఈఈ కిషోర్ డీఈలు సత్యనారాయణ వినోద్ శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులు డిఆర్డిఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్ శారీ సెర్మని వేడుకల్లో యోగ బృందం



**తాండూరు / మే 4 :**
ఆఫ్ శారీ సెర్మని వేడుకల్లో యోగ బృందం పాల్గొని ఆశీర్వదించారు. ఆదివారం తాండూరులోని భవాని పంక్షన్ హాల్లో సాయిపూర్ ప్రాంతానికి చెందిన ప్రమీల, రాఘవేందర్ దంపతుల కూతురు సాయి వర్షిణి ఆఫ్ శారీ సెర్మని వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, అభిమానులు, యోగ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం ప్రతినిధులు






**హయత్ నగర్ నీలగిరి వార్త (మే 4):**
హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా అదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలవలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్, ఉపాధ్యక్షులు అనంతుల వెంకటేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి నేలపట్ల యాదగిరి గౌడ్, రాష్ట్ర సంఘం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్ బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, పల్లే గణేష్ గౌడ్, బోడ వెంకటరమణ గౌడ్ సంపత గౌడ్, బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి, పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఠాణా హౌస్ అధికారి పల్సా నాగరాజు గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు





**హయత్ నగర్ నీలగిరి వార్త( మే 4)**
హయత్ నగర్ ఠాణా హౌస్ అదికారి పల్సా నాగరాజు గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా అదివారం జర్నలిస్టులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలవలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు యన్ అంజనేయులు గౌడ్, మాదగోని శ్రీనివాస్ గౌడ్, శ్రీ నివాస్ గౌడ్, రమేష్ గౌడ్, రామకృష్ణ గౌడ్‌లు పాల్గొన్నారు.

## ఖరీదైన కారు అడ్డాగా కూల్ వాటర్ పంపిణీ



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

మన మనసులో ఒకరికి సాయం చేయాలని అనుకుంటే ఏ విధంగానైనా సాయం చేయచ్చు... ఇలానే అనుకున్నారు ఓ ఇద్దరు మిత్రులు శంకర్, లోకేష్...... వారికి వచ్చిన ఆలోచనను ఆచరణలో పెట్టారు... అంతే... ఈ దేశ వ్యాప్తంగా నిట్ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగానే... ఈ ఇద్దరు మిత్రులు...ఓ ఖరీదైన కారు వెనుక భాగంలో కూల్ వాటర్ క్యాన్లను ఏర్పాటు చేసుకొని మండుటెండలో నీట్ పరీక్ష వ్రాసేందుకు సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు వచ్చిన అభ్యర్థులు, వారితో పాటు అభ్యర్థులతో వచ్చిన తల్లిదండ్రులకు అలాగే పాదచారులకు చల్లని మంచి నీటిని అందిస్తూ నీట్ పరీక్ష కేంద్రానికి వచ్చిన వారికి దాహర్తి తీర్చిన ఈ స్నేహితులకు నా హాట్సాఫ్ వీరు చేస్తూన్న సేవ ప్రత్యక్షంగా చూసి నా నచ్చి మన మీడియా గ్రూపులో పోస్ట్ చేస్తున్నాను... ఈ వార్తకు సరైన ప్రచారం కల్పిస్తే మరిన్ని వినూత్నమైన రీతిలో తోటివారికి సాయం చేసేందుకు ముందుకు వస్తారు.

## లక్ష్య సాధనకు మహర్షి భగీరథుడు స్ఫూర్తి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆయన్ను స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా అధికారులు బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎంకు సమ్మె నోటీసు ఇచ్చిన సిఐటియు



**ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు జనరల్ మేనేజర్ కృష్ణయ్యకి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ సింగరేణి లో సమ్మె సంపూర్ణంగా జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని, దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టుగా ఉండి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి అన్నం పెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ రంగ సంస్థల పాలిట శాపంగా పరిణమించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించుకోవాలన్నా సింగరేణి సంస్థను రక్షించుకోవాలన్న కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలన్న ఐక్య పోరాటలే శరణ్యమని మే 20 తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రాజకీయాలకతీతంగా ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి దిమ్మ తిరిగే లాగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు సిరాజ్ అహ్మద్, బ్రాంచి కార్యదర్శి ఎండి అబ్బాస్, సీఐటీయు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, సీనియర్ నేత వరంగంటి రాజ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా మైబుబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ



**నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...**

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రీపోతులగూడెంలో మౌలానా మైబుబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మధూనా బేగం వారి కుమార్తెలా పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు వారు మాట్లాడుతూ ట్రస్టు తరపున ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న వారిని సంప్రదిస్తే ఎటువంటి వారికి అయినా సహాయ సహకారం అందిస్తామన్నారు అలాగే ట్రస్ట్ తరపున ఎన్నో సామాజిక సేవలు అందించామన్నారు ఈ కార్యక్రమం లోగ్రామ పెద్దలు అంబటి మోహన్ రావు కాంపాటి వెంకటయ్య నంద్యాల రాంరెడ్డి మద్ది రాంరెడ్డి నంద్యాల వీరారెడ్డి మసీద్ కమిటీ అధ్యక్షులు గోరెసాబ్ రెమిడాల రాజు రామిశెట్టి కోటయ్య మహిళ మండల అధ్యక్షురాలు విలాస్కవి నిర్మల మురళి మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట నీలగిరి వార్త.**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు తెలిపిన నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు.

ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి భద్రేశ్వరల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు

### శేష వాహన వాహనంపై ఊరేగింపు



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి గం|| 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతుః స్థానార్చన జరిపి ఉదయం అమ్మవారికి పల్లకీ సేవ, సాయంకాలం శేషవాహన సేవ పై అమ్మవారికి ఊరేగింపు జరిపారు. పల్లకిలో సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి సమస్త భోగాలు సమకూరుతాయి. ప్రజలు వారికి బ్రహ్మరథం పడతారు. శేష వాహనంపై సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి కుండలినీ శక్తి జాగృతమై సకల సిద్ధులు సమకూరుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.ఈ రోజు విద్యారణ్య జయంతిని పురస్కరించుకొని భద్రకాళీ దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని విద్యారణ్యుల విగ్రహానికి పుష్పమాల సమర్పించి విద్యారణ్య ఉత్సవాలను ప్రారంభించారు. హైందవ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాణకర్త శ్రీ విద్యారణ్యులు వరంగల్ వాసి కావడం గర్వకారణం.ఈ రోజు బ్రహ్మోత్సవములకు వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం/ తెలంగాణా విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ మాతృసంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ రోజు బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ ప్రముఖులలో తెలంగానా తొలి సభాపతి, ఎం.ఎల్.సి సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్ కుమార్, ఎం.ఎల్.సి, డా|| లాలుకోట వెంకటాచారి, బ్రహ్మశ్రీ రాగిఫణి రవీంద్రాచారి తెలంగాణా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి, ఈ రోజు కార్యక్రమ సమన్వయకర్త బ్రహ్మశ్రీ చొల్లేటి కృష్ణమాచార్యులు, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి చిలుకూరి లక్ష్మీరామాచారి, సంఘం గౌరవ అధ్యక్షురాలు నారోజు సత్యమనోరమ, రాష్ట్ర శిల్పిసంఘం అధ్యక్షులు శశిధర్ శిల్పి, రాష్ట్ర ఓపా కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి, ప్రముఖ వైద్యులు పొలాస రమేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పెందోట చక్రపాణి మరియు కార్యక్రమ అనుసంధానకర్తలు వీణవంక సదానందం, అలుగోజు కృష్ణమూర్తి, డా|| పొడిశెట్టి విష్ణువర్ధన్, శ్రీ కట్టా ఈశ్వరప్రసాద్, శ్రీరామోజు నాగసోమేశ్వర్, మండలోజు జగన్, బొజ్జ రవీందర్రావు, కె. సత్యనారాయణ, కొక్కొండ రాజేందర్రప్రసాద్, మడుపు సత్యనారాయణ, మహారాజ భరత్, శ్రీమతి గుగ్గిల్ల శశిరేఖ, శ్రీమతి కొక్కొండ అమల, శ్రీమతి కొక్కొండ లావణ్య-రాజేంద్రప్రసాద్ తదితరులు ఇంకా వేలాదిగా రాష్ట్ర నలుమూలల నుండి విశ్వబ్రాహ్మణులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



## మెడికవర్ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరిజ్ఞానంపై మెగా సిఎంఈ కార్యక్రమం



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వారి మెగా కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి ఎం ఈ) కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని హంటర్ రోడ్‌లోనీ కోడం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు, స్పెషలిస్టులు మరియు వైద్య రంగంలో పని చేస్తున్నవారు హాజరై, వైద్య రంగంలో తాజా అభివృద్ధులు, ఆధునిక సాంకేతికతలపై తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఆక్యూట్ స్ట్రోక్ ప్రోటోకాల్స్, పల్మనాలజీలో క్రయోథెరపీ, రోబోటిక్ హృదయ శస్త్ర చికిత్స, సెప్సిస్ మేనేజ్‌మెంట్ వంటి ముఖ్యమైన అంశాలపై విశేషమైన సెషన్లు నిర్వహించారు. ఈ సెషన్లలో నిపుణులు తమ క్లినికల్ అను భవాలను పంచుకున్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిరంతర వైద్య విద్య మరియు ఉత్తమ ఆరోగ్య సేవలందించడంలో తన కట్టుబాటును మరోసారి నిరూపించుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీ, కార్డియాలజిస్ట్, డాక్టర్ ఆర్ శ్రావణ్, కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్, సర్జికల్ గ్యాస్ట్రో, డాక్టర్ ప్రదీప్ విట్ట, న్యూరో సర్జన్, డాక్టర్ పూర్ణచంద్, పల్మలోజిస్ట్, డాక్టర్ లక్ష్మి దీపక్ నాగూర్, క్రిటికల్ కేర్, డాక్టర్ కె నాగార్జున రెడ్డి, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ అల్లాడి సృజన్, కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్ ఇక ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డిగ్లోకర్, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వేములవాడకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అటు తదుపరి న్యాయమూర్తి శ్రీ లక్ష్మి గణపతి దర్శనం స్వామివారి దర్శనం మరియు అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాట్లు చేయగా ఆలయ అర్చకులు మరియు వేద పండితులు జస్టిస్ మధుసూదన్ కి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ జస్టిస్ కి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్య నిర్వహణాధికారి జి అశోక్ ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ నునుగొండ రాజేందర్ పురాణం వంశి మోహన్ గొట్టం గిరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.





## నీట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి



**వరంగల్ క్రైమ్ నీలగిరి వార్త.**

నీట్ పరీక్ష కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం సందర్శించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లతో పాటు అభ్యర్థులను తనిఖీ చేస్తున్న తీరును సీపీ పరిశీలించారు. ఏసీపీ దేవేందర్ రెడ్డి, సత్య నారాయణతో పాటు స్థానిక ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, రవి కుమార్, నాగబాబు, మంగీలాల్ ఉన్నారు.

## దేశ భవిష్యత్తు సిఏల పైన ఆధారపడి ఉంది



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**

దేశ భవిష్యత్తు సి ఏ ( చార్టెడ్ అకౌంటెంట్ ) ల పైననే ఆధారపడి ఉందని శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి మాజీ ధర్మకర్త గందే గోవిందరాజులు అన్నారు. నగరంలోని స్టేషన్ రోడ్ లో సూరజ్ ఎర్రం అండ్ కంపెనీ ని గందే గోవిందరాజులు, వారి బంధువులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు, అన్నివర్గాల ప్రజలు సూరజ్ ఎర్రం కంపెనీ సేవలను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సి ఏ లు, కంపెనీ నిర్వాహకులు సి ఏ సూరజ్ బాబు మధునిక దంపతులు, ఎర్రం సంతోష్ సుధారాణి దంపతులు, భవాని, మంచాల చంద్రమౌళి సరిత దంపతులు, గోవిందరాజులు శ్రీలక్ష్మి, శాషాంక్ భాగ్యలక్ష్మి గంగిశెట్టి హరినాథ్ పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి కి చెందిన చందనం వెంకటేష్ చందన నిశ్చితార్థ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గుడిసె సదానందం బిఆర్ఎస్ నాయకులు అయిత వెంకటేష్ నల్ల సతీష్ రెడ్డి భూపేందర్ సాయి నరేష్ కార్తీక్ అనిల్ సతీష్ విజయ్ రాజు శ్రీనివాస్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైం అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకొన్న అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్తీ చేసి ఆశీర్వాదం చేసినారు ఇచట ఆలయ సిబ్బంది పూజారులు వేదొక్తి చేసి ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు పట్టణ పోలీసులు ఉన్నారు.